## మద్దూర్‌కు డిగ్రీ కళాశాల మంజూరు

- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

మద్దూర్ (కొత్తపల్లి) అక్టోబర్6: మద్దూర్ మండలానికి డిగ్రీ కళాశాల మంజూరైనట్లు కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువులకు ఇబ్బందులు పడుతున్నారని, వారి భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని డిగ్రీ కళాశాల గురించి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకుపోగా కళాశాలను మంజూరు చేశారన్నారు. 2023-2024 విద్యా సంవత్సరం నుంచి తరగతులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. కళాశాల ఏర్పాటుతో ఈ ప్రాంత విద్యార్థుల ఇబ్బందులు తీరనున్నాయన్నారు. డిగ్రీకళాశాల మంజూరుపై బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సి.వెంకటయ్య, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## అగ్నిమాపక వాహనం ప్రారంభం

మక్తల్‌టౌన్, అక్టోబర్6: మక్తల్ పట్టణంలో అగ్నిమాపక కేంద్రం ప్రారంభమైన సందర్భంగా శుక్రవారం రాష్ట్ర హోంశాఖ మంత్రి మైమూద్‌అలీ వర్చువల్‌గా అగ్నిమాపక వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మక్తల్ నియోజక వర్గకేంద్రంలో ఫైర్ స్టేషన్‌లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రజల ఇబ్బందులు దృష్టిలో వుంచుకుని, మక్తల్ నియోజకవర్గ కేంద్రంలో ఫైర్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని సీఎం కేసీఆర్‌ను కోరగా వెంటనే స్పందించి అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్, తాండూర్, మక్తల్, కొడంగల్ ఫైర్‌ఆఫీసర్లు ధర్మా, పద్మయ్య, నాగార్జున, మల్లికార్జున్, ప్రభాకర్, ఎంపీపీ వనజమ్మ, వైస్ ఎంపీపీ రామేశ్వరమ్మ, తాసీల్దార్ సువర్ణరాజ్, ఎంపీడీవో సద్గుణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, కౌన్సిలర్ మోగులప్ప, పస్పుల సర్పంచ్ దత్తప్ప, బీఆర్ఎస్ నాయకులు అమరేందర్‌రెడ్డి, రామలింగం, నర్సింహారెడ్డి, కృష్ణ, సాగర్, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



వల్లం పల్లి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ నర్సప్ప

ఊట్కూర్, అక్టోబర్ 6: మండలంలోని వల్లంపల్లి గ్రామంలో శుక్రవారం సర్పంచ్ నరసప్ప బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట నుంచి వల్లంపల్లి వరకు రెండు కిలోమీటర్లు రోడ్డు నిర్మాణం కోసం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నిధులు మంజూరు చేయించారని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజు, మన్నే శేఖర్, హనుమంతు, నర్సప్ప పాల్గొన్నారు.

## నానో యురియా, డీఏపీలను వినియోగించాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

నర్వ, అక్టోబర్ 6: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువుల కొరత తగ్గించేందుకై ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నానో యురియా, నానో డీఏపీలను రైతులు విరివిగా వినియోగించుకోవాలని మండల వ్యవసాయాధికారి గణేశ్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన నీతి ఆయోగ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రైతులకు ఎరువులు, విత్తనాలు, వ్యవసయం, పశుపోషణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నానో ఎరువులు, వ్యవసాయ పనిముట్ల పై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి అశోక్, ఏఈవోలు రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ చిన్నయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు పెద్దన్న సీఎం కేసీఆర్

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి
- బతుకమ్మ చీరలు పంపిణీ

మరికల్, అక్టోబర్ 6: తెలంగాణ ఆడపడుచులకు పెద్దన్నగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలిచారని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మహిళలకు బతుకమ్మ చీరలు,యువకులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పెట్టారని అన్నారు. అన్ని మతాలవారు పండుగలను సంతోషంగా నిర్వహించుకునేందుకు ప్రభుత్వం చేయుతనిస్తుందని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పథకం అందని గడప లేదని అన్నారు. ప్రజలు కేసీఆర్ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ గౌని సురేఖారెడ్డి, ఎంపీపీ శ్రీకళ, వైస్ ఎంపీపీ రవికుమార్, సర్పంచులు రాములునాయక్, అరుంధతి, భాస్కర్, పద్మమ్మ, ఎంపీటీసీలు గోపాల్, రాజు, ఉప సర్పంచులు భాస్కర్ నాయక్, వసుంధర, బీఆర్ఎస్ నాయకులు తాసీల్దార్ సునీత, ఏపీఎం చెన్నప్ప, తదితరులు పాల్గొన్నారు.

### పేట మండలంలో పంపిణీ

నారాయణపేట రూరల్, అక్టోబర్ 6: పేట మండలంలోని అప్పిరెడ్డిపల్లి, జాజాపూర్, అంత్వార్‌తదితర గ్రామాల్లో శుక్రవారం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. అప్పిరెడ్డిపల్లిలో ఎంపీపీ అమ్మకోళ్ల శ్రీనివాస్‌రెడ్డి , సర్పంచ్ ప్రభావతి,ఎంపీటీసీ జయలక్ష్మీ పంపిణీ చేశారు. జాజాపూర్‌లో ఎంపీడీవో వెంకటయ్య,సర్పంచ్ కోట్ల సుగుణదమ్మ,రైతు బంధు సమితి జిల్లా సభ్యులు కోట్ల జగన్మోహన్‌రెడ్డి,ఎంపీటీసీ శేఖర్,అంత్వార్‌లో ఎంపీడీవో వెంకటయ్య, సర్పంచ్ రాములు చీరలు పంపిణీ చేశారు.

### మక్తల్‌లో..

మక్తల్‌టౌన్/అర్బన్, అక్టోబర్6: మక్తల్ మండలం మంథన్‌గోడ్‌లో జెడ్పీ చైర్‌పర్సన్ వనజ బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో జ్యోతి, అడిషనల్ డీఆర్‌డీవో అంజయ్య, సర్పంచ్ మహదేవమ్మ, ఉపసర్పంచ్ కృష్ణయ్యగౌడ్ తదితరులు ఉన్నారు.

మక్తల్ పట్టణంలోని 12 వార్డులో కౌన్సిలర్ ఇర్ఫాన్ అన్వర్ బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కోఆప్షన్ జ్యోతి, టౌన్ మహిళా అధ్యక్షురాలు రాధిక, సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

### దామరగిద్దలో...

దామరగిద్ద, అక్టోబర్ 6: మండలం కేంద్రంతో పాటు సజనాపూర్, బాపన్‌పల్లి గ్రామాల్లో సర్పంచ్‌లు వన్నడి ఆశమ్మ, కనకప్ప, సత్యమ్మ శుక్రవారం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ బక్క నర్సప్ప, భీమయ్యగౌడ్, నాయకులు కోడ్డి శరణప్ప, మాజీ సర్పంచులు నాగప్ప, తిప్పణ్ణ, శెట్టి శ్రీనివాస్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### కోస్గిలో..

కోస్గి రూరల్, అక్టోబర్6 : మండలంలోని సర్గఖాన్‌పేట, కోస్గి పట్టణంలోని అన్ని వార్డుల్లో శుక్రవారం బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ శాసం రామకృష్ణ, మున్సిపాల్ చైర్‌పర్సన్ శిరీష, జెడ్పీటీసీ ప్రకాశ్ రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

### కృష్ణలో...

కృష్ణ, అక్టోబర్6 : మండలంలోని గుడెబల్లూర్ గ్రామంలో సర్పంచ్ మహదేవమ్మ ప్రజాప్రతినిదులతో కలిసి బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సంతోశ్, వార్డు సభ్యులు, వీవో కృష్ణ, లింగప్ప, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మాగనూర్‌లో...

మాగనూర్, అక్టోబర్ 6: మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో శుక్రవారం బతుమ్మ చీరలు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో శశికళ ప్రకటనలో తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

### నర్వలో...

నర్వ, అక్టోబర్ 6 : మండలంలోని పెద్దకడ్మూర్, లం కాల, యాంకీ, కొత్తపల్లి, ఎల్లంపల్లి, లక్కర్‌దొడ్డి తదితర గ్రామాల్లో శుక్రవారం ఎంపీపీ జయరాములు శెట్టి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో పీఏసీసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మణ్ణ, సర్పంచులు , ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు కిరణ్‌ప్రకాశ్ రెడ్డి,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఊట్కూర్‌లో...

ఊట్కూర్ , అక్టోబర్ 6 : మండలంలోని చిన్నపొర్ల, మల్లేపల్లి, అమీన్పూర్ గ్రామాల్లో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ కుమార్ గౌడ్ రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, సర్పంచులు మాణిక్యమ్మ, యశోద, ఉప సర్పంచ్ బాలస్వామి, ఎంపీటీసీ సభ్యులు రవీందర్ రెడ్డి, అనిత, బీఆర్ఎస్ నాయకులు శేఖర్ రెడ్డి, కతలప్ప తదితరులు పాల్గొన్నారు.



మరికల్‌లో చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



మంథన్‌గోడ్‌లో చీరలు పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ వనజ



పేట మండలంలో చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి



ఊట్కూర్ మండలంలో చీరలు పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు



దామరగిద్ద మండలంలో చీరలు పంపిణీ చేస్తున్న ప్రజా ప్రతినిధులు

## ఆలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళం

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 6 : మండలంలోని కాటవరంలో నూతనంగా నిర్మిస్తున్న శివాంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి అడ్డాకుల జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి రూ.లక్ష విరాళాన్ని శుక్రవారం ఆలయ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యలక్ష్మిరాజునాయక్, ఉపసర్పంచ్ శ్రీనివాసులుగౌడ్, బీఆర్ఎస్ నాయకులు కొండన్న, కృష్ణయ్య, జగన్నాథంగౌడ్, ఆంజనేయులు, బాలరాజు, మహేశ్‌యాదవ్, సుదర్శన్, శ్రీరాములు, సందీప్, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి




మండల సభలో మాట్లాడుతున్న తాసీల్దార్ భరత్‌గౌడ్

కోయిలకొండ, అక్టోబర్ 6 : ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ శశికళ సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల సర్వ సభ్య సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. గత సమావేశంలో సభ దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరించామన్నారు. పథకాల అమలులో నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కృష్ణయ్య, రైతుబంధు సమితి కన్వీనర్ మల్లయ్యయాదవ్, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఖాజ, తాశీల్దార్ భరత్‌గౌడ్, ఎంపీడీవో జయరాం, ఎంపీవో నసీర్‌అహ్మద్, ఏవో రామ్‌పాల్, డాక్టర్ నరేశ్ పాల్గొన్నారు.

## విరాళాలు అందజేయాలి

రాజాపూర్, అక్టోబర్ 6 : ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించి విరివిగా విరాళాలు ఇవ్వాలని డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు పుల్లారెడ్డి అన్నారు. మండలంలోని తిర్మలాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీఅభయ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి శుక్రవారం గ్రామానికి చెందిన భూత్పూర్ వెంకట్‌రెడ్డి రూ.5లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు మహిపాల్‌రెడ్డి, నర్సింహామూర్తి, జగదీశ్వర్, మల్లయ్య, బాలయ్య, వెంకటేశ్, చంద్రయ్య, సత్యం, నర్సింహులు, కృష్ణయ్య పాల్గొన్నారు.

## స్మశాన వాటిక నిర్మాణానికి భూమిపూజ

భూత్పూర్, అక్టోబర్ 6 : మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో మైనార్టీ శ్మశాన వాటిక కాంపౌండ్ నిర్మాణానికి మున్సిపాలిటీ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ భూమిపూజ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. మైనార్టీలు గత ప్రభుత్వ హయాంలో కేవలం ఓట్లు వేయడానికి మాత్రమే పనికి వచ్చే వారని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం అన్ని మతాలకు, అన్ని వర్గాలకు సమాన ప్రాతినిధ్యం స్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ కో ఆప్షన్ ఖాజ, కో ఆప్షన్లు బాలకోటీ, రామకృష్ణ, ఉపసర్పంచ్ రాజారెడ్డి, మైనార్టీ నాయకుడు షాకీర్ తదితరులు పాల్గొన్నారు.